క్లుప్తంగా

కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు



ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్‌అలీకి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని అర్బన్ టీడీపీ నాయకులు సోమవారం నగరంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షబ్బీర్ అలీ తనయుడు ఇలియాస్, ఇయ్యంకులు హబీబ్ పాల్గొని షబ్బీర్ అలీకి పూర్తి మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. నాయకులు వినోద్ కుమార్, రెంజర్ల సురేష్, అంబిక సత్యనారాయణ, రఫీక్ ఖాన్, కోయేడి నర్సింలు, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, నవట్ నర్సయ్య, యూసఫ్, రమేష్ గౌడ్, గంగాధర్ చెరుకు, రాజేశ్వర్, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు తెలుపుతున్నట్లు జిల్లా ఇన్‌చార్జి సల్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన బీఆర్ఎస్‌కు మద్దతుగా పలు మండలాల్లో ప్రచారం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకత్వం బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిందన్నారు. మాదిగలు బీజేపీని నమ్మే పరిస్థితుల్లో లేరని, సీఎం కేసీఆర్ దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. జిల్లా అధ్యక్షుడు గుండారం మోహన్, రాష్ట్ర నాయకులు మోతె భూమన్న, సాయిలు, ఎర్రోళ్ల బాబు, నర్సయ్య, సునీల్, అజేంద్రపాల్, డింపుల్ పాల్గొన్నారు.

రూరల్ అభివృద్ధి ప్రదాత బాజిరెడ్డి గోవర్ధన్



మోపాల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాజిరెడ్డి గోవర్ధన్ అని, ఆయనను మరోసారి గెలిపించుకోవాలని నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి కోరారు. నగరశివారులోని బోర్గాం(పి), శాస్త్రీనగర్, ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందగిరి భూమారెడ్డితో కలిసి ఆయన సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బంటు దాస్, పండరి, శ్రీనివాస్, శేఖర్, మల్లారెడ్డి, ఎర్రన్న, వినయ్, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ధన్‌పాల్‌కు బ్రాహ్మణ సంఘాల మద్దతు

సుభాష్‌నగర్: నగరంలోని బ్రాహ్మణ సంఘాల నాయకులు బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా మద్దతు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో ధన్‌పాల్ భారీ మెజారిటీతో గెలవాలని వారు సోమవారం నగరంలోని 121 ఆలయాల్లో అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి సుభాష్‌శర్మ, బ్రాహ్మణ సంఘాల నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గంగాదాస్, ఉపసర్పంచ్ జనార్ధన్, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హొన్నాజీపేటలో కాంగ్రెస్..



ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. పార్టీ గ్యారంటీ పథకాలను వివరించారు. సర్పంచ్ భగవాన్‌రెడ్డి, నాయకులు సుభాష్, గంగాధర్ పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది

అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: బీఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుందని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఎంపిరియల్ గార్డెన్‌లో సోమవారం సహారా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. నగరంలో సామాన్య ప్రజలు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడుతున్నారని, శాంతి భద్రతల సమస్యలు లేవన్నారు. శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టులు నిర్మించి వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందిందన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు సంఘ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. మీరంతా మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాటిస్తున్నానన్నారు. రెడ్కో మాజీ చైర్మన్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, మతీన్ రియల్ అసోసియేషన్ సభ్యులు ఖలీమ్, అబేద్, అబ్రార్, అలీం తదితరులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో బిగాల ప్రచారం..

నగరంలోని 37, 38వ డివిజన్‌లలో అంబేడ్కర్ కాలనీ, సంజీవయ్య కాలనీ, అరుంధతినగర్, ఆదర్శనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో మరోసారి దీవిస్తే ఇస్తే ప్రతి ఇంటికి ఉచితంగా అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ కనెక్షన్లు ఇస్తామన్నారు. మేయర్ దండు నీతూకిరణ్, కార్పొరేటర్ కాంపల్లి ఉమారాణి ముత్యాలు, ప్యాట సంతోష్, నరేష్ యాదవ్, దారం సాయిలు, షఫీ, రాజేష్, ప్రవీణ్, ఇబ్రహీం, కన్నా రాము పాల్గొన్నారు.

నగరంలో రోడ్ షో..





నగరంలో గణేశ్‌గుప్తాను సన్మానిస్తున్న నాయకులు.. రోడ్‌షోలో మాట్లాడుతున్న బిగాల

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 32, 33 డివిజన్లలో సోమవారం రాత్రి బిగాల గణేశ్‌గుప్తా ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరింత అభివృద్ధి కోసం, సంక్షేమ పాలన కోసం కారు గుర్తుకి ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు. బబ్లుఖాన్, ఇమ్రాన్ షెహజాద్, కరీముద్దీన్ కమల్, అజీజ్, ముక్తర్ తదితరులు పాల్గొన్నారు.

పరాయి పెత్తనం మనకెందుకు?

- బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్ అని, పరాయి పెత్తనం మనకెందుని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. నగరంలోని 38వ డివిజన్ అరుంధతినగర్, దుబ్బలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలు పంచుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. హిమశాంబికా దేవి, స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. కాలనీల్లో మహిళలు మంగళహారతులతో ధన్‌పాల్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాలనీల్లో ఎక్కడికెళ్లినా సమస్యలు దర్శనమిస్తున్నాయని, అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే ఎలా ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అవినీతి, కమీషన్ రహిత పాలన అంటే చేసి చూపిస్తానని, ఒక్కసారి అవకాశం కల్పించాలని అభివృద్ధి చేస్తానని తెలిపారు. బీజేపీకి అన్నివర్గాలు మద్దతు తెలుపుతున్నాయని, భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గద్దం రాజు, శ్రీరాం, కొండా ఆశన్న, ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, న్యాలం రాజు, పంచరెడ్డి ప్రవళిక, ఎర్రం సుధీర్, కరిపె గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ధన్‌పాల్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు..

నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తాకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మద్దతు తెలిపారు. ఈమేరకు ఆయనతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా కనక ప్రమోద్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోదీ కమిటీ వేయడం శుభపరిణామమన్నారు. మాదిగల బతుకు మారాలంటే ధన్‌పాల్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. నాయకులు గంగన్న, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తాకు మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మరోమారు దీవిస్తే మరింత అభివృద్ధి



బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

- రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ: ఎమ్మెల్యేగా తనను మరోమారు దీవిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని తాటిపల్లి, జినిగ్యాల, చీమన్‌పల్లి, పందిమడుగు, పాకాల, గోప్యానాయక్ తాండ, వర్జన్ తండా, తూంపల్లి, కొండాపూర్, సర్పంచ్ తండా, గోప్య తండాల్లో సోమవారం బాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతోనే తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారం వస్తే తెలంగాణలోని వనరులను దోచుకుతింటారని తెలిపారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, ప్రతి ఒక్కరు ఏదో ఒక పథకంలో లబ్ధి పొందారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, నాయకులు రాజేందర్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు గంగారెడ్డి, రాములునాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చీమన్‌పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజాయితీ చాటిన ఆటోడ్రైవర్



ఖలీల్‌వాడి: నగరంలోని ఆర్‌ఆర్ చౌరస్తా వద్ద తాళ్ల గంగాధర్ సోమవారం ఆటోలో ఎక్కి కోర్టు చౌరస్తా వద్ద దిగాడు. కొద్దిసేపటి తరువాత ఆటో డ్రైవర్ హుస్సేన్‌ఖాన్‌కు ఆటోలో సెల్‌ఫోన్ రింగ్ కావడంతో ఫోన్‌ను 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు సెల్‌ఫోన్‌ను తాళ్ల గంగాధర్‌కు చెందినదిగా గుర్తించి, అతడికి అందజేశారు. అనంతరం ఆటో డ్రైవర్‌ను సీఐ నరహరి సన్మానించారు. ఎస్సై సంజీవ్, సిబ్బంది ఉన్నారు.

భూపతిరెడ్డి గెలవాలని పూజలు



సిరికొండ: మండలంలోని లొంక రామస్వామి ఆలయంలో సోమవారం ఎన్నికల్లో భూపతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నాయకులు దువ్వూరి మహేష్‌రెడ్డి, జలందర్ పాల్గొన్నారు.

ఒక్కసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వాదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, కొలిప్యాక, మనోహరాబాద్, జక్రాన్‌పల్లి, ఆర్గుల్, నారాయణ్ పేట్, లక్ష్మాపూర్, గ్రామల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు మునిపెల్లి సాయిరెడ్డి, నగేష్ రెడ్డి, అనంత్‌రెడ్డి, అప్పల రాజన్న, తాటిపల్లి నర్సారెడ్డి, మునిపల్లి సర్పంచ్ చిన్నసాయిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నారెడ్డి, వసంత్‌రావు, లక్ష్మన్ పాల్గొన్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరిక..

ఇందల్వాయి: ఇందల్వాయి మాజీ సర్పంచ్ దశరథ్‌తో పాటు త్రయంబక్‌పేట్ తండాకి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ సానుభూతిపరులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు నవీన్ గౌడ్, ఆనంద్, కంచెట్టి గంగాధర్ ఉన్నారు.

అయ్యప్ప స్వాములకు సన్మానం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ నుంచి శబరిమలకు అక్టోబర్ 3న పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప స్వాములను మణికంఠ సేవా సమితి గురుస్వామి సోమవారం నగరంలో సన్మానించారు. అయ్యప్ప స్వాములు నిశాంత్, సందీప్, రాహుల్, భరత్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,300	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,440	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
జిర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి -10.30,4.25
	మంగళవారం -1.30,7.30, 10.20
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-12.40,7.15
	మంగళవారం(తెలుగు)-4.05,10.40
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00
స్క్రీన్-3	జనం(తెలుగు)-11.00
	సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40
	అన్వేషి(తెలుగు)-5.00
	మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05
	స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00
	కోడా కోలా(తెలుగు)-7.50
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి



హమాలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: ప్రజలు పదేళ్ల కేసీఆర్‌కు అవకాశం ఇచ్చారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని వినాయకనగర్, మాలపల్లి వద్ద సోమవారం ఆయన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. నగరాభివృద్ధి చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని, నగరంలో మహిళ డిగ్రీ కాలేజీ ఇంత వరకు తీసుకురాలేదన్నారు. నిరుపేదలు ఇళ్లు లేక రోడ్లపై జీవనం సాగిస్తున్నారని, కానీ కేసీఆర్ 150 గదులతో పెద్ద గడీని కట్టుకున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఇల్లు ఇంటి నిర్మాణంకు రూ.6 లక్షలు, ఆరోగ్య బీమా ఉచిత వైద్యం అందిస్తామని, ప్రతి ఇంటికి 200 లయూనిట్ల ఉచిత కరెంట్, రూ. 4 వేల ఫించన్ అందిస్తామని చెప్పారు.

హమాలీ, గుమాస్తా సంఘాలతో సమావేశం..

నగరంలోని గంజ్ హమాలీ సంఘం, గుమస్తా సంఘం సభ్యులతో సోమవారం షబ్బీర్‌అలీ సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో మద్దతు తెలిపాలని కోరారు. ఈసందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసంఘటిత కార్మికులకు బతుకు భద్రత లేదని సామాజిక భద్రత కల్పించలేదన్నారు. వీరి సేవలు లేకుంటే తీవ్ర సంక్షోభం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే హమాలీ, గుమస్తాలుగా పనిచేస్తున్న వారిని దృష్టిలో పెట్టుకొని కార్మిక సామాజిక భద్రత చట్టంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి హమాలీ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు నగేష్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికలను బహిష్కరిస్తాం



వేల్పూర్: తమ గ్రామానికి పచ్చలనడ్కుడ గ్రామంతో ఏర్పడిన ఇసుక వివాదాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని, సమస్యను ఇలాగే వదిలేస్తే ఎన్నికలను బహిష్కరిస్తామని మండలంలోని జాన్కంపేట్ గ్రామస్తులు అన్నారు. ఇసుక వివాదం విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని నిరసిస్తూ జాన్కంపేట్ గ్రామస్తులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. భీమ్‌గల్ ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. నడ్కుడ గ్రామస్తులను పిలిపిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

శివాలయాల్లో కార్తీక శోభ



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్ : కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాల్లో సందడి నెలకొంది. భక్తులు పెద్ద ఎత్తున ఆయా ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేస్తున్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నగరంలోన నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఆలయం కార్తీక దీపాల శోభతో వెలిగిపోతోంది.

సిద్దులగుట్టపై ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథసిద్దుల గుట్టపై ఉన్న శివాలయానికి భక్తులు సోమవా రం పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని దీ పారాధన చేశారు. ఆలయ పూజారి కుమార్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, శివలింగా నికి పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం పల్లకీసేవ నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. బి.సుమన్, పీసీ గంగారెడ్డి, గంగాకిషన్, నక్కల లక్ష్మన్, మల్లయ్య, చిన్నారెడ్డి, అయ్యప్పశ్రీనివాస్, మీనాచందు పాల్గొన్నారు.

